ప్రజాప్రశ్న
తెలుగు దినపత్రిక
తిరుపతి నెల్లూరు
బుధవారం 8 నవంబర్ 2023 పేజీలు : 6





## వైసీపీది రాక్షస పాలన : మాజీ మంత్రి నారాయణ



వివరాలు 2 లో




# వైకాపా పాలనకు... స్వస్తి పలకాలి

5

## రాష్ట్రం బాగుపడాలంటే బాబు రావాలంతే

రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలంటే వైకాపా పాలనకు స్వస్తి పలకాలని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ అన్నారు. వైకాపా నాలుగేళ్ల పాలనలో రాష్ట్రానికి భవిష్యత్తు లేకుండా పోయిందని విమర్శించారు. అభివృద్ధి పనులంటూ శంకుస్థాపనలు చేయడం, అన్యాయాన్ని ప్రశ్నించిన ప్రతిపక్ష నేతలను అణగదొక్కడం, అక్రమ కేసులు బనాయించడం తదితర చర్యలకు వైకాపా ప్రభుత్వం పాల్పడుతోందన్నారు. సీఎం జగన్ కు పరిపాలన చేతకాదని, ఒక్క అభివృద్ధి పనైనా చేయలేకపోయారని పేర్కొన్నారు. ప్రతిపక్ష నేతగా చంద్రబాబు అలు పెరగని పోరాటం సాగిస్తున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో తెదేపా ఘనవిజయం సాధిస్తుందని చంద్రన్న సీఎం అవుతాడని రాష్ట్ర ప్రజలు సంతోషంగా ఉంటారని అభివృద్ధి చెందు తుందని ఆంధ్ర రాష్ట్రం ఒక అభివృద్ధి రాష్ట్రంలో పేరు వస్తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.

రాము ప్రత్యేక ప్రతినిధి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్ ) :

# రోడ్లా జారుడు బండ్లా !

- మళ్లీ మీరే ఎందుకు సీఎం జగన్
- ఇక వైసిపి మాకొద్దు .. టీడీపీ యే ముద్దు
- ఒక్కటంటే ఒక్క పనైనా పూర్తి చేసారా..?
- మీరేమో ఖరీదైన బంగళాలు, కార్లల్లో
- మేము మాత్రం అడుగు తీసి అడుగు వేయాలంటే.. భయం.. భయం
- ఒక్కసారి ఇటు కన్నెత్తి చూడండయ్యా
- ఎన్నికల వాగ్దానాలన్నీ మాటలకే పరిమితం

3



## 12న తిరుమలలో దీపావళి ఆస్థానం..!

తిరుమల శ్రీవారి ఆలయంలో ఈనెల 12వ తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి పండగ రోజున ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు బంగారు వాకిలి ముందున్న గంటా మండపంలో ఆస్థానం నిర్వహిస్తారు. ఆ తర్వాత సాయంత్రం ఐదు గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొంటారు. తిరుమల ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులను కటాక్షిస్తారని టీటీడీ తెలిపింది.

4

ప్రజాప్రశ్న బుధవారం 8 నవంబర్ 2023

# వైసీపీది రాక్షస పాలన : మంత్రి నారాయణ





- బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీకి ఇంటింటా అనూహ్యస్పందన
- వైసీపీ పాలనతో విసిగివేశారి... ఈ దఫా టీడీపీనే వస్తుందని చెబుతున్న ప్రజలు
- టీడీపీ ప్రభుత్వం రాగానే మొదటగా ఆ రెండు ప్రాజెక్టులు పూర్తి చేస్తాం
- సంతపేటలో పర్యటించిన మాజీ మంత్రి పొంగూరు నారాయణ

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** కక్షసాధింపులతో వైసీపీ ప్రభుత్వం రాక్షసపాలన సాగిస్తోందని మాజీ మంత్రి పొంగూరు నారాయణ మండిపడ్డారు. మంగళవారం సాయంత్రం నెల్లూరులోని సంతపేటలో బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీకి కార్యక్రమాన్ని నియోజకవర్గ పరిశీలకులు షేక్ కరిముల్లా, మున్సిపల్ మాజీ చైర్‌పర్సన్ తాళ్లపాక అనూరాధ, మాజీ జెడ్పీటీసీ సభ్యురాలు విజేతతో కలిసి నిర్వహించారు. సంతపేటలోని ప్రతి ఇంటికి వెళ్లి కరపత్రాలను పంచుతూ.ప్రజల యోగక్షేమాలను అడిగి తెలుసుకున్నారు. జనం మెచ్చిన నేత నారాయణ... ప్రజలతో మమేకమై వారితో కలిసి టీ తాగారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి నారాయణ మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. కేవలం కక్షసాధింపు చర్యల్లో భాగంగానే టీడీపీ అధినేత చంద్రబాబునాయుడును అరెస్ట్ చేయించారని ఆగ్రహించారు. ఇవన్నీ గమనిస్తున్న ప్రజలు టీడీపీని ఆదరిస్తున్నారన్నారు. ఈ క్రమంలో నిర్వహిస్తున్న బాబు ష్యూరిటీ - భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమానికి ప్రజల నుంచి అనూహ్యస్పందన వస్తుందని చెప్పారు. ఈ దఫా టీడీపీనే వస్తుందని ప్రజలే భరోసా ఇస్తున్నారని తెలియజేశారు. అయితే 2019 ఎన్నికల్లో ఇంతస్పందన లేదని... కానీ ప్రస్తుతం ఏ ఇంటికి వెళ్లి ప్రజలు విశేషంగా ఆదరిస్తున్నారన్నారు. మాములుగా నాయకులు వెళ్లి వారు చేసిన అభివృద్ధి చెప్పుకుంటారని... అయితే తాను ఏ ఇంటికి వెళ్లిన మంత్రిగా ఉన్న సమయంలో తను చేసిన అభివృద్ధి సంక్షేమాన్ని ప్రజలే గుర్తుచేస్తున్నారని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల ఆశీర్వాదంతో 2024లో టీడీపీ ప్రభుత్వం రాగానే మొదటగా నెల్లూరులో అండర్ గ్రౌండ్ డ్రైనేజి, ఇంటింటికి తాగునీటి వ్యవస్థను పునఃప్రారంభిస్తామని చెప్పారు. త్వరలో టీడీపీ ప్రభుత్వం ప్రజలకు సుపరిపాలన అందించబోతుందని ఘంటాపథంగా తెలియజేశారు. నెల్లూరులో అభివృద్ధిని పరుగులు తీయిస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నగర మహిళ అధ్యక్షురాలు రేవతి, 49వ డివిజన్ ఇంచార్జ్ ఖాదర్ బాషా, 49వ డివిజన్ అధ్యక్షుడు బండి ప్రసాద్, డివిజన్ నాయకులు బొద్దుకూరు నారాయణ, యూనిట్ ఇంచార్జ్ కుమార్, పోలేపల్లి మోహన్, విష్ణు కుమార్, శాంత కుమార్, టిడిపి ముఖ్య నేతలు, తదితరులు పాల్గొన్నారు.

# యాక్ట్ సేవ దృక్పథం స్ఫూర్తిదాయకం

- ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణకు 500 ఐరన్ బ్యారికేడ్స్ వితరణ
- మరింత సమర్ధవంత, సులభతర ట్రాఫిక్ నిర్వహణ
- రోడ్డు ప్రమాదాల నివారణే ధ్యేయం ▶▶ ఎస్పీ పరమేశ్వర్ రెడ్డి



**తిరుపతి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** సీఎస్ఆర్ (కార్పరేట్ సామాజిక బాధ్యత) లో భాగంగా సుమారు 10 లక్షల రూపాయల విలువ చేసే 500 ఐరన్ బ్యారికేడ్స్ లను యాక్ట్ ఫైబర్ నెట్ మరియు డిజిటల్ సర్వీసెస్ సంస్థ వారు తిరుపతి జిల్లా పోలీసు శాఖకు వితరణగా అందజేశారు. మంగళవారం పోలీసు పరేడ్ మైదానం వద్ద తిరుపతి పోలీస్ కంట్రోల్ రూమ్ వారి అధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తిరుపతి నగరంలో ట్రాఫిక్ నియంత్రణ, శాంతి భద్రతల పరిరక్షణ కొరకు దాతలు అందజేసిన 500 నూతన ఐరన్ బ్యారికేడ్స్ లను జిల్లా ఎస్పి పి. పరమేశ్వర రెడ్డి ఐపిఎస్., చేతుల మీదుగా తిరుపతి పోలీసు కంట్రోల్ రూమ్ వారికి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పి పి.పరమేశ్వర రెడ్డి ఐపిఎస్ మాట్లాడుతూ తిరుపతి నగరం రోజు రోజుకి విస్తరిస్తున్నందున, అదే సమయంలో జనాభా కూడా పెరగడంతో పాటు, వాహనాల వాడకం కూడా పెరగడంతో, నగరంలో ట్రాఫిక్ విపరీతంగా పెరిగిపోతున్నది. అంతేకాకుండా తిరుపతి మహా పుణ్య క్షేత్రం అయినందు వలన నిత్యం తిరుమలకు వచ్చే భక్తుల వాహనాల సంఖ్య కూడా రోజు రోజుకి పెరుగుతూ ఉంది. సరాసరి రోజుకి 20 వేల వాహనాల రాకపోకలు నిర్వహణ జరుగుతూ ఉంది. ఇటువంటి పరిస్థితులలో తిరుపతి పట్టణ ట్రాఫిక్ నిర్వహణ, నియంత్రణ మరియు శాంతి భద్రతల నిర్వహణ చాలా కష్టతరంగా మారుతున్నదన్నారు. ట్రాఫిక్ నిర్వహణలో భాగంగా పోలీస్ శాఖ వారు మున్సిపాలిటి %e% జాతీయ రహదారుల అధికారులతో కలిసి తిరుపతి లో ట్రాఫిక్ సిగ్నల్స్ ను, బ్యారికేడ్స్ ను మరియు ఇతర వ్యవస్థలను మెరుగుపరుస్తూ, వారితో సమన్వయము చేసుకుంటూ అన్నీరకాల సదుపాయాల ఏర్పాటుతో శులభతరంగా రాకపోకలు జరిగేల చేస్తున్నామన్నారు. ఇందులో భాగంగా తిరుపతి పట్టణము నందు ప్రముఖ యాక్ట్ ఫైబర్ నెట్ మరియు డిజిటల్ సర్వీసెస్ సంస్థ ఏ.పి. హెడ్ సుబ్బారావు, తిరుపతి సిటీ మేనేజర్ మహేష్, యాక్ట్ న్యూస్ మేనేజర్ వేదనారాయణ డిజిటల్ సర్వీసెస్ సంస్థ వారు సుమారు 10 లక్షల రూపాయల విలువ చేసే 500 ఐరన్ బ్యారికేడ్స్ లను సేవ దృక్పథంతో సీఎస్ఆర్ (కార్పోరేట్ సామాజిక బాధ్యత)లో భాగంగా తయారు చేయించి అందజేయడం జరిగిందన్నారు. బుధవారం నుంచే ఇవి వాడుకలోకి వచ్చి, తిరుపతి నగర ట్రాఫిక్ నిర్వహణ మరింత సమర్ధవంతంగా జరుగుతుందని, ప్రధాన కూడళ్ళు, సిగ్నల్స్, వన్ వే ల వద్ద వీటిని ఉపయోగించి ప్రమాదాల నివారణ చేస్తామన్నారు. తిరుపతి పట్టణ అభివృద్ధికి సహకరించి, సీఎస్ఆర్ (కార్పోరేట్ సామాజిక బాధ్యత)లో భాగంగా బ్యారికేడ్స్ ను అందించిన యాక్ట్ ఫైబర్ నెట్ మరియు డిజిటల్ సర్వీసెస్ సంస్థ యాజమాన్యానికి పోలీస్ శాఖ, పట్టణ ప్రజల తరపున ధన్యవాదాలు తెలిపారు. దాతలు ఇలా ముందుకు వచ్చి బాధ్యత గుర్తెరిగి సేవా భావంతో ముందుకు రావటం వలన పోలీస్ వారు మరింత భాధ్యతగా ప్రజలకు సేవ చేయడానికి స్ఫూర్తిదాయకంగా ఉంటుందని తెలిపారు. యాక్ట్ ఫైబర్ నెట్ మరియు డిజిటల్ సర్వీసెస్ సంస్థ ఏ.పి. హెడ్ సుబ్బారావు మాట్లాడుతూ పోలీసు వారు నిత్యం ప్రజా సేవలో నిమగ్నమై ఉంటారు. బ్యారికేట్స్ వితరణ ద్వారా ప్రజా సేవలో మా సంస్థను భాగస్వామ్యం చేసినందుకు పోలీసు శాఖకు ధన్యవాదాలు తెలుపుతూ, భవిష్యత్తులో పోలీసు శాఖకు సహాయక సహకారాలు అందిస్తామని ఈ సందర్భంగా తెలియజేసారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి లు వెంకట్రావు అడ్మిన్, కులశేఖర్ లా%e%ఆర్డర్, డిఎస్పి లు సురేంద్ర రెడ్డి తిరుపతి, యశ్వత్ చంద్రగిరి, చంద్ర శేఖర్, చలపతి ఆర్ఐ కంట్రోల్ రూమ్ యస్.ఐ సుబ్బా రాయుడు, యాక్ట్ ఫైబర్ నెట్, డిజిటల్ సర్వీసెస్ సంస్థ అడ్వటైజ్మెంట్ టీం లీడర్ హరిబాబు, సిబ్బంది పాల్గొన్నారు..



## బీగల సరోజమ్మకు నివాళులు అర్పించిన టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని

**చంద్రగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** చంద్రగిరి నియోజకవర్గం రామచంద్రపురం మండలం అనుపల్లి పంచాయతీ నూతిగుంటపల్లి గ్రామానికి చెందిన బీగల సరోజమ్మ మృతి చెందిన విషయము నాయకుల ద్వారా తెలుసుకున్న చిత్తూరు పార్లమెంటరీ అధ్యక్షులు చంద్రగిరి నియోజకవర్గ టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని నాయకులతో కలిసి బీగల సరోజమ్మ పార్థివదేహానికి పూలమాలవేసి నివాళులర్పించడం జరిగింది . అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యంగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ఫుట్ బాల్ పోటీకి చంద్రగిరి విద్యార్థి ఎంపిక



**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** జాతీయస్థాయి అండర్ 17 ఫుట్ బాల్ పోటీలకు చంద్రగిరి పట్టణంలోని కృష్ణారెడ్డి శ్రీ చైతన్య చిల్డ్రన్ అకాడమీ విద్యార్థి విష్ణువర్ధన్ పాఠశాల అధినేత కృష్ణారెడ్డి చెప్పారు. పాఠశాలలో విద్యార్థిని మంగళవారం అభినందించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు లో సోమవారం జరిగిన రాష్ట్ర స్థాయి అండర్ 17 ఫుట్ బాల్ పోటీలలో విష్ణువర్ధన్ మెరుగైన ప్రతిభ చూపడంతో రాష్ట్ర జట్టుకు ప్రాతినిధ్య వహించడానికి ఎంపికైనట్లు వివరించారు.తమ పాఠశాల విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించడం హర్షణీయమన్నారు. క్రీడలు ఉన్నత విద్య ప్రదేశాలలో ఉద్యోగ ప్రవేశాలలో ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఇందుకు కృషి చేసిన వ్యాయామ ఉపాధ్యాయుడు జతీష్ మరియు ప్రిన్సిపల్ సురేష్ లను అభినందించారు.

## గవర్నరుచే రాజ్యపురస్కార్ అవార్డు అందుకున్న శ్రీకాళహస్తి స్కౌట్స్ విద్యార్థి నిఖిల్

**శ్రీకాళహస్తి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** 74వ భారత్ స్కౌట్స్ అండ్ గైడ్ ఫౌండేషన్ డే ను పురస్కరించుకుని విజయవాడలోని ఏపి రాజభవన్ లో రాజ్యపురస్కార్ అవార్డుల సర్టిఫికెట్ల ప్రధానోత్సవం జరిగింది. ఈ కార్యక్రమంలో పాల్గొన్న రాష్ట్ర గవర్నరు ఎస్. అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా శ్రీకాళహస్తి బాబుగ్రహారం పురపాలక ఉన్నత పాఠశాలకు చెందిన జి. నిఖిల్ కు సర్టిఫికెట్ అందజేశారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ చీఫ్ కమీషనర్ సురేష్ కుమార్, కార్యదర్శి బానుమూర్తి తదితరులు ఉన్నారు.



ప్రజాప్రశ్న బుధవారం 8 నవంబర్ 2023



## రాష్ట్ర స్థాయి హాకిలో రాణించిన పనపాకం విద్యార్థిని

**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** అండర్ 17 రాష్ట్రస్థాయి హాకీ పోటీలలో పనభాగం ఉన్నత పాఠశాల విద్యార్థిని యోజిత ఉత్తమ ప్రతిభ చూపి తృతీయ స్థానంలో నిలిచినట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు పురుషోత్తం రెడ్డి చెప్పారు.మంగళ వారం పాఠశాల ఆవరణలో మోగితను అభినందించా రు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విశాఖపట్నం జిల్లా అవకాపల్లి మండలం, నక్కపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జరిగిన అండర్ 17 రాష్ట్ర స్థాయి 67 వ అంతర్ జిల్లా హాకి శాంపియన్ షిప్,2023-24 పోటీలలో పాల్గొని మూడవ స్థానంలో అరిగిలవారిపల్లె కు చెందిన మోగిత నిలవటం తమకు ఎంతో ఆనందంగా ఉందని తెలిపా రు.పనపాకం హైస్కూలు లోని విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా రాణించడం హర్షనీయం అని, ఇందుకు కృషి చేసిన క్రీడా ఉపా ధ్యాయుడు వెంకట్రాజను హెచ్ యం అభినందించారు.అనంతరం స్థానిక నాయకులు మాట్లాడుతూ విద్యార్థులు మంచిగా చదువుకొని ఉన్నత స్థానా నికి ఎదగడంతోపాటు ఆటపోటీలలో కూడా రాణించాలన్నారు. మోగితను వైఎస్ యంపిపి వెంకటరత్నం, జూపార్కు మాజీ డైరెక్టర్ మణి యాదవ్, ఎస్ యంసి మాజీ చైర్మన్ పానేటి చెంగల్రాయులు,అభినందించారు.

## ప్రజారక్షణ భేరిని జయప్రదం చేయండి



**శ్రీకాళహస్తి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** లౌకికవాదం, ప్రజాస్వామ్య పరిరక్ష ణ, అసమానతలు లేని అభివృద్ధి కోసం సిపిఎం ఆధ్వర్యాన ఈనెల 15వ తేదీన విజయవాడ వేదికగా తలపెట్టనున్న ప్రజారక్షణ భేరి మహా ప్రదర్శ న, బహిరంగ సభను జయప్రదం చేయాలని నాయకులు పిలుపునిచ్చారు. స్థానిక పుచ్చలపల్లి సుందరయ్య భవన్‌లో మంగళవారం సిపిఎం నాయకు లు ప్రజారక్షణ భేరి గోడ పత్రికలను ఆవిష్కరించారు. కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు అమలు చేస్తున్న ప్రజా వ్యతిరేక నిర్బంధ విధానాల వల్ల అభివృద్ధి కుంటుపడుతోందని సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు అంగేరి పుల్ల య్య అన్నారు. దేశంలో, రాష్ట్రంలో ప్రజాస్వామ్యం, లౌకికవా దం బతకాల న్నా ప్రత్యామ్నాయ రాజకీయాల వైపు ప్రజలు దృష్టి సారించా లని సూ చించారు. ప్రత్యామ్నాయ రాజకీయాలకు వేదిక కానున్న విజయ వాడ సి పిఎం ప్రజారక్షణ బహిరంగ సభకు రాజకీయాలకతీతంగా ప్రజలు తరలి రావాలని పిలుపునిచ్చారు. పట్టణ కార్యదర్శి గంధం మణి, పెనగడం గుం వయ్య, సంక్రాంతి వెంకటయ్య, వెలివేంద్రం, గురుమూర్తి పాల్గొన్నారు.

# వేట కుక్కలతో... వన్య మృగాల వేట





- రూటు మార్చిన వేటగాళ్లు
- వేటగాళ్లను తప్పేంచటాని కి లాలూచి పడతున్న అటవీశాఖ సిబ్బంది

**చంద్రగిరి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** అడవి జంతువులను వేటాడడానికి వేటగాళ్లు ప్రత్యేక మార్గాన్ని ఎంచుకున్నారు.తుపాకీ, ఉచ్చులు వదిలేసి వేట కుక్కలతో వణ్యప్రాణులను వేటాడుతున్నారు.ఈ విధంగా పనపాకం సమీపంలోని అడవి ప్రాంతంలో వేట కుక్కలతో వేటాడుతున్నట్లు అందిన విశ్వసనీయ సమాచారంతో కొంతమంది వేటగాళ్ళను అటవీ శాఖ అధికారులు అదుపులోకి తీసుకున్న సంఘటన మంగళవారం చోటుచేసుకుంది.వివరాల కెళితే ఇలా వున్నాయి. చంద్రగిరి మండలం, పనపాకం ఫారెస్ట్ అధికారులు గాదెంకి టోల్ ప్లాజా సమీపంలో ముగ్గురు వేటగాళ్లతో పాటు కొన్ని వేట కుక్కలు,టియన్ 20 సిడి 5771 నెంబర్ గల ద్విచక్ర వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. అదుపులోకి తీసుకున్న వారిలో తమిళనాడుకు చెందిన సాయి, మంజు లతో పాటు అరిగెలవారి పల్లెకు చెందిన మహేష్ లుగా గుర్తించి, విచారిస్తున్నారు. ఈ విషయంలో పనపాకంకు చెందిన కొందరు అధికార పార్టీ నాయకులు అటవీశాఖ అధికారుల పైన ఒత్తిడి తెచ్చి పట్టుబడ్డవారిని తప్పించడానికి ముమ్మర ప్రయత్నాలు కొనసాగిస్తున్నరు. ఈ విషయంపై డిఆర్వోను వివరణ కోరగా అవి వేటకుక్కలు కాదని, పెంపుడు కుక్కలని సమర్థించుకుంటుండటం గమనార్హం. అటవీ ప్రాంతంలో ఉన్న మరి కొన్ని వేట కుక్కలు కోసం రహస్యంగా గాలింపు కొనసాగుతన్నట్లు సమాచారం. కొంతకాలంగా పనపాకం సమీపంలోని ఈటలదడి, బొప్పిగుట్ట, వెదురుల కొంద, కందరవారి గుట్ట, మెరవగుట్ట, నచ్చు బండ, గుడిసె గుట్ట, దొంగల బండ, మాలవాడి చెరువు అటవీ ప్రాంతాల్లో తమిళనాడు నుంచి వచ్చి విచ్చలవిడిగా వేట వేట సాగిస్తున్నట్లు స్థానికులు చెబుతున్నారు. ఈ వేటగాళ్లకు స్థానిక అధికారపత్యాన్ని చెందిన నాయకులు అండదండలందిస్తున్నట్లు తెలుస్తుంది. వీరి ఒత్తిడితోనే వేటగాళ్లను అటవీ శాఖ అధికారులు చూసి చూడనట్లు వదిలిపెట్టారనే విమర్శలు సర్వత్ర వినిపిస్తున్నాయి. గతంలో కూడా ఇదే విధంగా అటవీ జంతువుల మాంసంతో సహా పట్టుబడ్డ వేటగాళ్ళను పనపాకం ఫారెస్ట్ బంగ్లా కేంద్రంగా లాలూచీపడి వదిలిపెట్టినట్లు స్థానికులు చెబుతున్నారు .అటవీ శాఖ ఉన్నతాధికారులు ఈ వేటగాళ్లపైన ప్రత్యేక దృష్టి సారించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

# రోడ్లా జారుడు బండ్లా!

- మళ్లీ మీరే ఎందుకు సీఎం జగన్
- ఇక వైసిపి మాకొద్దు
- ఒక్కటంటే ఒక్క పనైనా పూర్తి చేసారా..?



**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** మళ్లీ మీరే ఎందుకు జగన్.ఇక వైసిపి మాకొద్దు ఎమ్మెల్యే ప్రసన్న కుమార్ రెడ్డి.రోడ్లా జారుడు బండ్లా.!ఒక్కటంటే ఒక్క పనైనా పూర్తి చేసారాఅంటూ జనసేన జిల్లా ప్రధాన కార్యదర్శి గునుకుల కిషోర్, కోవూరు మండలం, పాటూరు గ్రామ జనసేన నాయకులు మహేష్,మనోజ్ లతో పాటూరు గ్రామం,హరిజన వాడ స్థానికులతో కలిసి రోడ్డు విషయమే ఆందోళనకు దిగారు..ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.కోవూరు ఎమ్మెల్యే ప్రసన్న మూడు సంవత్సరాల ముందు ప్రచారం మాధ్యమాలలో తిరిగిన కరపత్రం ఇది.దాదాపుగా 5 మండలాల్లో 35 రోడ్లు వేస్తామని ఆ రోజుల్లో ఈ కరపత్రం తెగ తిరిగింది.ఒక్కటంటే ఒక్క రోడ్డు కూడా పూర్తి కాలేదు.పెత్తందారులకు డబ్బులు అవసరం అయినప్పుడల్లా ఏదో ఒక ప్రకటన విడుదల చేయడం నిధులు దుర్వినియోగ పరచడం జరుగుతూనే ఉంది.ఎంపీ నిధులతో ఐదు లక్షలు కేటాయించుకున్న ఈ నిధులు ఏమయ్యాయో తెలపాలి. అదే విధంగా పాటూరు కలుజు రెండు లక్షల రూపాయలతో మరమత్తులు చేస్తున్నామంటూ మీడియాలో వచ్చింది.కాస్త ఇది మట్టి చల్లి ఊరుకున్నారు కలుజు పరిస్థితి యధావిదేచినుకు పడితే యల్లాయపాలెం పోయే రూట్ లో మోకాళ్ళ లోతు నీళ్లలో ప్రజల అవస్థలు పడుతున్నారు.దాదాపు కోవూరు నియోజకవర్గం గ్రామాల పరిస్థితి అంతా ఇదేవిధంగా ఉంది.మీరు ప్రకటించిన కింది వాటిలో ఏ ఒక్క పని కూడా పూర్తి చేయలేదు,గడపగడపకు వచ్చి మీ ఓట్లు వేయండని ఎలా అడుగుతున్నారు.గ్రామ నిధులు మళ్లించి అభివృద్ధిని కుంటు పరిచారు. ఈ ఒక్క గ్రామంలో కాదు రాష్ట్రం లో దాదాపు ప్రతి గ్రామంలో కూడన ఇదే పరిస్థితి.పక్క రాష్ట్రాల వారందరూ రోడ్లను హేళన చేస్తున్నారు..పాటూరు గ్రామంలో చూసినట్లయితే ఎంపీ నిధుల నుంచి అత్యవసరంగా నిధులు విడుదల చేసి రోడ్లు వేయమన్నా కూడా ఒక అడుగు పని కూడా పూర్తి కాలేదు.ఇదే గ్రామంలో గతంలో వరదలు వచ్చినప్పుడు చెరువుని అప్పలంగా వైసీపీ పెత్తందారులు వేలం లేకుండా పదివేలు ఎమ్మార్వో ఆఫీస్ లో కట్టి వచ్చిన లక్షల ఆదాయాన్ని ఎత్తుకున్నారు.కనీసం గ్రామంలో దోచుకుంటున్న సహజ వనరుల రెవెన్యూ ఉపయోగించి గ్రామాల అభివృద్ధి సాధిస్తే బాగుంటుంది.కోవూరు నియోజకవర్గంలో అనేక ప్రభుత్వ స్థలాలు ఖబ్జా కి గురి అవుతున్నాయి. ఒకపక్క ఇసుక గ్రావెల్ మట్టి అక్రమ దందాలు మరొక వైపు కబ్జాలతో వైసిపి పెత్తందారులు కోట్లు పడగెతున్నారు. కానీ ప్రజల్ని ఇంకా ఏమైనా అడుక్కునే పరిస్థితుల లోనే ఉంచారు.రోడ్లు,కాలువలు లేక మురుగు నీరు అంతా ఇళ్ల లోకి వచ్చి ప్రజలు విషజ్వరాల పాలవుతున్నారు..ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వస్తే గ్రామాల నుంచి అభివృద్ధి మొదలుపెడతాం ..అభివృద్ధి జనసేన పార్టీ తోనే సాధ్యం. పవన్ కళ్యాణ్ గారి నిర్ణయం ఏదైనా ప్రజా ప్రభుత్వానికి ప్రజలందరూ మద్దతు ఇవ్వాల్సిన అవసరం ఎంతో ఉంది.. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గునుకుల కిషోర్, సుధీర్ బద్దిపూడి,ప్రశాంత్ గౌడ్, మహేష్,మనోజ్,షా జహాన్,బన్నీ,శీను,వర,మౌనేష్,కేశవ తదితరులు పాల్గొన్నారు.



ప్రజాప్రశ్న
బుధవారం 8 నవంబర్ 2023

# రాష్ట్రాన్ని రావణ కాష్టం లా మార్చిన ఘనత సీఎం దే





- రాష్ట్రాన్ని రావణ కాష్టం లా మార్చిన ఘనత సీఎం దే
- నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులుషేక్. అబ్దుల్ అజీజ్,

**ప్రజా వేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంసం ఇంకా కొనసాగుతోంది. ఐదు కోట్ల మంది జీవితాలు వ్యవస్థలు, వ్యాపారాలు ఎటు పోయినా పర్లేదని పాలన చేస్తున్నారు. ప్రజలిచ్చిన సువర్ణ అవకాశాన్ని మూర?త్వంతో దొరికినయోగం చేసుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి. కక్షపూరిత రాజకీయాల్లో భాగంగా నా పై ఎస్సీ ఎస్టీ కేసు నమోదు చేశారు. మహిళల పక్షాన నిలదీసినందుకు కులంతో దూషించానని కేసు పెట్టారు. అక్రమ కేసులు మాకేమి కొత్త కాదు ఇప్పటికే మాపై రెండు డజన్ ల కేసు లు ఉన్నాయి. ఊహించని మెజారిటీ తో టిడిపి అధికారంలోకి రావడం ఖాయం. నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులుషేక్. అబ్దుల్ అజీజ్,**

**నెల్లూరు ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** నెల్లూరు నగర్ నియోజకవర్గం, 6 వ డివిజన్ జీనిగలవారి వీధిలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమంలో మాజీ మంత్రి పొంగూరు నారాయణ తో కలిసి పాల్గొన్న నెల్లూరు పార్లమెంట్ టిడిపి అధ్యక్షులు అబ్దుల్ అజీజ్, టిడిపి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కోటంరెడ్డి శ్రీనివాసులురెడ్డి. ఈ సందర్భంగా వారు డివిజన్లో పర్యటించి గడపగడపకు వెళ్లి వైసిపి వైఫల్యాలను ప్రజలకు తెలియజేశారు. ఆంధ్ర రాష్ట్రానికి చంద్రబాబు సీఎం అయితేనే ప్రజల భవిష్యత్తుకు గ్యారెంటీ ఉంటుందని వివరించారు.ఈ సందర్భంగా అబ్దుల్ల్ అజీజ్ మాట్లాడుతూఆరోగ్యం కుదుటపరచుకొని ప్రజల్లోకి తిరిగి రావటం ఆనందంగా ఉంది.వైఎస్ఆర్సిపి పునాదులే అరాచకాలనేది అందరికీ తెలిసిన విషయం.వైసీపీ కాలు పెట్టిన చోట వినాశనం తప్ప అభివృద్ధి లేదు. ప్రజా వేదిక కూల్చివేతతో మొదలైన విధ్వంశాలు ఇప్పటికీ ఆగలేదు.తెలుగుదేశం పార్టీని లేకుండా చేయాలి, రాష్ట్రాన్ని సర్వనాశనం చేయాలన్న అజెండాతో వైసిపి పనిచేస్తుంది.. తెలుగుదేశం పార్టీని లేకుండా చేయాలి అన్న ఆలోచనే ఒక మూర?త్వపు ఆలోచన. బూత్ స్థాయిలో తెలుగుదేశం పార్టీకి బలమైన సైన్యం ఉంది.టిడిపి నిర్మాణం, పునాదులు బలంగా ఉన్నాయి టిడిపిని లేకుండా చేయటం ఎవరి తరం కాదు. –ఒక్క ఛాన్స్ పేరుతో అబద్ధపు హామీలతో జగన్ మోహన్ రెడ్డి గద్దెనెక్కారు.ఐదు కోట్ల మంది ప్రజల జీవితాలు, ప్రజా వ్యవస్థలు వ్యాపారాలు ఇవన్నీ ఎలా పోయినా పర్వాలేదని కక్షపూరిత రాజకీయ పాలన చేస్తున్నారు.ఆంధ్ర రాష్ట్రంలో అభివృద్ధి కుంటుపడింది. ఒక్క ఛాన్స్ పేరుతో ప్రజలు జగన్ మోహన్ రెడ్డి ని అతి భారీ మెజారిటీతో గెలిపించారు.ప్రజలిచ్చిన సువర్ణ అవకాశాన్ని మూర?త్వంతో దుర్వినియోగం చేసుకున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.వీరి చరిత్ర మొత్తం పాపాలే, అయినా సరే ప్రజలు పెద్ద మనసుతో గెలిపించారు.కుట్టపురిత రాజకీయాల్లో భాగంగా నాపై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేశారు. ప్రజాస్వామ్యంలో బతుకుతున్నాం మేము కులం పేరుతో ఎందుకు దూషిస్తాం. కులం పేరుతో దూషించామని నాపై అక్రమ కేసు పెట్టారు.మహిళలని వారి హ్యాండ్ బ్యాగ్లను గేటు బయటపెట్టి రమ్మని చెప్పిన పోలీసులకు ఇది సరైన పద్ధతి కాదని చెప్పాను.ప్రజలు చైతన్యంతో ఓటింగ్ కు రావటమే కష్టంగా ఉంటే, ఓటింగ్ కి వచ్చిన వారిని వెనక్కి పంపిస్తే ఓట్లు ఎవరు వేయాలి.ఓటింగ్ శాతం తక్కువ జరుగుతున్న సమయంలో ప్రోత్సహించాల్సింది పోయి ఆంక్షలు పెడితే, ఫోన్లను హ్యాండ్ బ్యాగ్లను బయటపెట్టేసి రమ్మంటే ఓటు వేయటానికి ఎవరు వస్తారు.సందర్భాన్ని ప్రతిఘటించి ఒక కౌంటర్ పెట్టి మొబైల్ ఫోన్స్ తీసుకోమని అడిగాను. అది మా పని కాదని సమాధానం ఇచ్చారు.మహిళలు హ్యాండ్ బ్యాగ్ లేకుండా ఎవరైనా బయటికి వస్తారా..? మీకు ఆడబిడ్డలు లేరా..? మీకు తెలియదా...?ఇలాంటి సమయంలో దానిని ప్రతిఘటించి అడిగిన దానికి, కులం పేరుతో దూషించానని అట్రాసిటీ కేసు పెట్టారు.అక్రమ కేసులేమి కొత్త కాదు ఇప్పటికే మా పై రెండు డజన్ ల కేసులు ఉన్నాయి. వీటిని ఎదుర్కొనే శక్తి భగవంతుడు మాకు ఇచ్చాడు.వైఎస్ఆర్సిపి చేసే తాటాకు చప్పులకు ఎవరు భయపడేవారు లేరు. మమ్మల్ని కాదు మా కార్యకర్తలను కూడా ఎవరు బెదిరించలేరు భయపెట్టలేరు. మేమంతా వారికి అండగా ఉంటాం.జిల్లా వ్యాప్తంగా తెలుగుదేశం పార్టీకి ప్రజలు బ్రహ్మరథం పట్టబోతున్నారు.. ఎవరు ఊహించని మెజారిటీతో తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాబోతుంది.వారితో పాటు నెల్లూరు నగర నియోజకవర్గ పరిశీలకులు కరిముల్ల, రాష్ట్ర కార్యదర్శి దొడ్డపనేని రాజా నాయుడు, మాజీ మున్సిపల్ చైర్మన్ తాళ్ళపాక అనురాధ, కువ్వారపు బాలాజీ, ప్రశాంత్, కొండా ప్రవీణ్, వేణు, గుత్తా అన్నపూర్ణ, కొల్లూరు విజయ, తదితరులు పాల్గొన్నారు.

# నెల్లూరు జిల్లాలో కరువు మండలాలు ప్రకటించాలి



- కురుస్తున్న వర్షాలు కరువును తీర్చలేవు
- బిజెపి నేత మిడతల రమేష్

**నెల్లూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** రాష్ట్ర ప్రభుత్వం కరువు మండలాల ప్రకటన అశాస్త్రీయంగా ఉందని, నెల్లూరు జిల్లాలో వర్షాభావం మూలంగా ఉపాధి కొరకు వలస పోతున్న రైతుకూలీలను పరిగణలోనికి తీసుకొని కరువు మండలాలు ప్రకటించాలని బిజెపి నమామి గంగే రాష్ట్ర కన్వీనర్ నెల్లూరు జిల్లా జాయింట్ కలెక్టర్ రోనంకి కూర్మనాధుకు వినతిపత్రం సమర్పించారు. ఉదయగిరి ఆత్మకూరు కందుకూరు వెంకటగిరి నియోజకవర్గ ప్రాంతాలలో నీటి వనరులు తక్కువగా ఉన్నాయి. సోమశిల జలాశయం కండలేరు జలాశయంలో నీటి నిల్వలు లేవు. నెల్లూరు జిల్లాలో ఇప్పటికే 12 మండలాలలో కరువు పరిస్థితులు తాండవిస్తున్నాయి. ఈనెల 14న జరుగునున్న ఐఏబి సమావేశంలో పాలకుల ఒత్తిడి కి లొంగకుండా అధికారులు ఏ ప్రాంతానికి నీటి వనరులు అవసరమో వారికి నీరు అందించాలని రమేష్ విజ్ఞప్తి చేశారు. కేవలం 11 టీఎంసీలు మాత్రమే సాగునీటి అవసరాలకు అందుబాటులో ఉన్నాయి. ఆ నీరు సద్వినియోగం చేసుకునేందుకు సాగునీటి కాలంలో వెంటనే నీటిపారుదులకు అడ్డంకిగా ఉన్న గుర్రపు డెక్క తొలగించాలని బిజెపి డిమాండ్ చేస్తున్నదన్నరు. లేకుంటే ఉన్న నీరు పొంగి పొరలి దుర్వినియోగం అవుతుందని మీరు చేరాల్సిన ప్రాంతానికి చేరాదని ఆయన అన్నారు.



## ఎల్లుండి నుంచి కల్యాణ వెంకన్న పవిత్రోత్సవాలు

**చంద్రగిరి ప్రతినిధి (ప్రశ్న న్యూస్ ) :** శ్రీనినివాసమంగాపురంలో వెలసిన కల్యాణ వేంకటేశ్వరస్వామి ఆలయంలో ఈనెల 9 నుంచి 11వ తేది వరకు పవిత్రోత్సవాలు నిర్వహించనున్నారు. యాత్రికుల వల్లగానీ, సిబ్బంది వల్లగానీ, తెలిసీతెలియక జరిగే దోషాల నివారణకు పవిత్రోత్సవాలు నిర్వహించడం ఆనవాయితీ, ఆలయ శుద్ధి, పుణ్యాహవచనం వంటి కార్యక్రమాలు నిర్వహిస్తారు. బుధ వారం అంకురార్పణ జరగనుంది. గురువారం పవిత్ర ప్రతిష్ఠ, శుక్రవారం పవిత్ర సమర్పణ, శనివారం పూర్ణాహుతి కార్యక్రమాలు జరగనున్నాయి. ఈ మూడు రోజులపాటు ఉదయం స్నపన తిరుమంజనం, సాయంత్రం వీధి ఉత్సవం నిర్వహిస్తారు. పవిత్రోత్సవాల కారణంగా నవంబరు 8న అష్టోత్తర శత కలశాభిషేకం, కల్యాణోత్సవం, తిరుప్పావడ సేవ రద్దయ్యాయి. గృహస్తు లు(ఇద్దరు) రూ.516 చెల్లించి ఆర్జిత సేవలో పాల్గొనవచ్చు. గృహస్తులకు ఒక పవిత్రం, ఒక ఉత్తరీయం, ఒక రవిక, అన్న ప్రసాదం బహుమానంగా అందజేస్తారు.

# నవంబర్ 12న తిరుమలలో దీపావళి ఆస్థానం..!

- ఆరోజు ఆలయంలో సేవలన్ని రద్దు
- శ్రీవారి భక్తులకు టిటిడి విజ్ఞప్తి

**తిరుమల శ్రీవారి ఆలయంలో ఈనెల 12వ తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి పండగ రోజున ఉదయం 7 గంటల నుంచి 9 గంటల వరకు బంగారు వాకిలి ముందున్న గంటా మండపంలో ఆస్థానం నిర్వహిస్తారు. ఆ తర్వాత సాయంత్రం ఐదు గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత మలయప్పస్వామి సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొంటారు. తిరుమల ఆలయ నాలుగు మాడవీధుల్లో విహరించి భక్తులను కటాక్షిస్తారని టీటీడీ తెలిపింది.**

**తిరుమల ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** తిరుమల శ్రీవారి ఆలయంలో దీపావళి పండుగ సందర్భంగా నవంబర్ 12వ తేదీన దీపావళి ఆస్థానాన్ని టీటీడీ శాస్త్రోక్తంగా నిర్వహించనుంది. దీపావళి నాడు ఉదయం 7 నుంచి ఉదయం 9 గంటల వరకు బంగారు వాకిలి ముందు గల ఘంటా మండపంలో దీపావళి ఆస్థానం జరుగుతుంది. ఆస్థానంలో భాగంగా శ్రీమలయప్పస్వామి దేవేరులతో కలిసి ఘంటా మండపంలో ఏర్పాటుచేసిన సర్వభూపాల వాహనంలో గరుడాళ్వార్‌కు అభిముఖంగా వేంచేపు చేస్తారు. సేనాధిపతి అయిన శ్రీ విష్వక్సేనులవారిని కూడా స్వామివారి ఎడమ పక్కన మరొక పీఠంపై దక్షిణ ఆభిముఖంగా వేంచేపు చేస్తారు. ఆ తరువాత స్వామివారికి ప్రత్యేక పూజ, హారతి, ప్రసాద నివేదనలను అర్చకులు ఆగమోక్తంగా నిర్వహిస్తారు. దీంతో దీపావళి ఆస్థానం పూర్తవుతుంది. కాగా సాయంత్రం 5 గంటలకు శ్రీదేవి, భూదేవి సమేత శ్రీ మలయప్పస్వామివారు సహస్ర దీపాలంకరణ సేవలో పాల్గొని, ఆలయ నాలుగు మాడ వీధులలో విహరించి భక్తులను కటాక్షించనున్నారు. దీపావళి ఆస్థానం కారణంగా నవంబర్ 12న కల్యాణోత్సవం, ఊంజల్ సేవ, ఆర్జిత బ్రహ్మోత్సవం సేవలను టీటీడీ రద్దు చేసింది. తోమాల, అర్చన సేవలను ఏకాంతంగా నిర్వహిస్తారు.



ప్రజాప్రశ్న
బుధవారం 8 నవంబర్ 2023

# వైకాపా పాలనకు స్వస్తి పలకాలి

- టిడిపితోనే ఉజ్వల భవిష్యత్తు
- మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్



**రాము ప్రత్యేక ప్రతినిధి ప్రతినిధి ( ప్రశ్న న్యూస్ ) :** రాష్ట్రం అభివృద్ధి పథంలో పయనించాలంటే వైకాపా పాలనకు స్వస్తి పలకాలని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ అన్నారు. వైకాపా నాలుగేళ్ల పాలనలో రాష్ట్రానికి భవిష్యత్తు లేకుండా పోయిందని విమర్శించారు. తెలుగుదేశం పార్టీ ద్వారానే రాష్ట్ర మహిళలు,ప్రజలు, యువత, విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు లభిస్తుందని మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్ ప్రజలకు యువతి యువకులకుమహిళలకు పిలుపునిచ్చారు.బాబు షూరిటీ - భవిషత్ కి గ్యారెంటీప్రచార కార్యక్రమంలో భాగంగా.వాకాడు మండలం - బాలిరెడ్డిపాలెం గ్రామంలో స్థానిక నాయకులు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఇంటింటికితిరుగుతూ"భవిష్యత్తుగ్యారెంటీబాబుషూరిటీ"కరపత్రాలను,బాండ్ లను అందించి ప్రచారం చేసి, స్థానికులతో కలసి ప్రజావేదిక సమావేశం ఏర్పాటు చేసి ఈ ప్రభుత్వం చేస్తున్న ప్రజా వ్యతిరేఖ విధానాలను మరియు రేపు బాబు గారు అధికారంలోకి వస్తే చేయబోయే అభివృద్ధి - సంక్షేమాల గురించి వారికి వివరించారు.మాజీ శాసన సభ్యులు,పాశిం సునీల్ కుమార్ మాట్లాడుతూ వైసీపీ అధికారం చేపట్టి నాలుగున్నర సంవత్సర కాలంలో రాష్ట్రంలో జరిగిన అవినీతి అక్రమాలు భూనష్టాలు ఆక్రమ కేసులు భౌతిక దాడులు హత్యలు, ఆత్మహత్యలు అత్యాచారాలు దౌర్జన్యాలు వంటి వాటితో ప్రజలు విసిగిపోయారని ప్రతి ఒక్కరు చంద్రబాబు. ముఖ్యమంత్రి. అందితేనే రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుందని ప్రజలకు యువతకు ఉద్యోగ అవకాశాలు వస్తాయని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దువ్వూరు మధు రెడ్డి, దోసకాయల కృష్ణా మూర్తి, శ్రీనివాసులు రెడ్డి,మోహన్ నాయుడు,రౌతు రమణయ్య, తీపలపూడి రమణయ్య,అన్నమేటి చంద్రయ్య,అరుణ్, మాజీ జడ్పిటిసి ప్రమీల,మైనారిటీ అధ్యక్షులు గౌస్ బాషా, మదర్ సాహెబ్,కావలి మనోహర్,స్థానికలు తదితరులు పాల్గొన్నారు.



# ఓటర్ లిస్టులో తప్పులు సరిచేయండి

- మాజీ ఎమ్మెల్యే పాశిం సునీల్ కుమార్
- లేకుంటే ఎలక్షన్ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తాం



**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** గూడూరు నియోజకవర్గంలోని ఓటర్ల లిస్టులో తప్పులు సరిచేయాలని మాజీ ఎమ్మెల్యే పాశం సునీల్ కుమార్ కోరారు. లేకుంటే ఎలక్షన్ కమిషనర్ కు ఫిర్యాదు చేస్తామని ఆయన తెలిపారు.డ్రాఫ్ట్ -2023 ఓటర్ లిస్టు తప్పుడు తడికలుగా ఉంది , గతంలో చేసిన ఫిర్యాదులు అలానే ఉన్నాయి, సరిచేయకపోతే ఎలెక్షన్ కమిషన్ దృష్టికి తీసుకెల్తాంమాజీ శాసన సభ్యులు.పాశిం సునీల్ కుమార్ మీడియాతో మాట్లాడుతూ.నియోజకవర్గంలో గతంలో జనవరి -2023 న ప్రచురించిన ఓటర్ లిస్టు నందు 2.39 లక్షల మంది ఉన్నారు.అందులో చాల అవకతవకలు ఉన్నాయని , దానిలో మార్పులు, చేర్పులు చేయవలసినదిగా ఈ మధ్య జరిగిన స్పెషల్ సమ్మరీ రివిజన్ లో బి ఎల్ ఎ లు అందరూ డి ఎల్ ఓ లతో కలసి చేర్పులు ,మార్పులు, పోలింగ్ కేంద్రాల మార్పులు తదితర వాటిమీద నమోదు చేయించారు.నియోజకవర్గంలో కొత్త ఓటు కోసం ఫామ్ -6 లు 7205 మంది, చనిపోయిన ఓటును తీసివేయుటకు ఫామ్ %--% 7 లు 9262 మంది,పోలింగ్ బూత్ మార్పు కొరకు ఫామ్-8 లను -29486 మంది నమోదు చేసుకున్నారు. ఇపుడు కొత్తగా విడుదల చేసిన డ్రాఫ్ట్ -2023 ఓటర్ లిస్టు నందు చనిపోయిన ఓటర్లు అలాగే ఉన్నవి.గతంలో మార్పులు చేర్పులు చేయవలసినదిగా నమోదు చేసినవి కూడా కొద్దిగా మాత్రమె అధికారులు చేశారు. మిగిలనవి అలానే ఉన్నవి. అధికారులు ఓటర్ లిస్టు నందు మార్పులు చేర్పులు సరిగా చేయకుండానే ఓటర్ లిస్టు ముద్రణ చేయించారు.ఓటర్ లిస్టు మార్పులు చేర్పులు చేయని యెడల మేము వీటిపై ఎలెక్షన్ కమిషన్ కి ఫిర్యాదు చేయడం జరుగుతుందని అన్నారు.

# రక్షణ కంచె లేని ట్రాన్స్ఫార్మర్

- విద్యుత్ షాక్ తో ఆవు మృతి
- విషాదంలో యజమాని

**గూడూరు ప్రతినిధి (ప్రశ్న న్యూస్) :** ఒకటో పట్టణ పరిధిలోని సాధుపేట్ సెంటర్లో విద్యుత్ షాక్ గురై పాడి ఆవు మృతి చెందింది. విద్యుత్ శాఖ అధికారులు నిర్లక్ష్యంగా రక్షణ కంచె లేకుండా ట్రాన్స్ ఫార్మర్ ను ఏర్పాటు చేయడంతో గేదెలు చెట్ల పొదల్లో మేత మేసేందుకు వెళ్ళగా ట్రాన్స్ఫార్మర్ కు సమీపంలో ఉన్న గడ్డిని మేసేందుకు వెళ్లిన పాడి గేదె విద్యుత్ షాక్ తగిలి మృతి చెందింది. స్థానికులు మృతి చెందిన ఆవు విషయాన్ని యజమానికి తెలియజేయగా అక్కడ కు చేరుకున్న యజమాని విషాదంలో మునిగితేలారు. సుమారు 70 వేల రూపాయల విలువ చేసే ఆవు మృతి చెందడంతో యజమాని భాధకు అంతు లేకుండా పోయింది. ఇప్పటికైనా విద్యుత్ శాఖ అధికారులు రక్షణ కంచె ఏర్పాటు చేసి ట్రాన్స్ఫార్మర్ను ఏర్పాటు చేసి ప్రమాదాల భారీ నుండి కాపాడాలని కోరుతున్నారు.



# బ్రిటిష్ కాలం నాటి కాళంగి బ్రిడ్జికి మోక్షం

- కాళంగి బ్రిడ్జ్ కి మంచి రోజులొచ్చాయ్.
- రాష్ట్ర ప్రభుత్వం కొత్త బ్రిడ్జికి నిధులు మంజూరు
- ఎమ్మెల్యే కిలివేటి కృషి ప్రశంసనీయం.
- రాష్ట్ర ప్రభుత్వం జీఓ విడుదల 35 కోట్ల మంజూరు

**సూళ్లూరుపేట ప్రతినిధి ( ప్రశ్న న్యూస్) :** సూళ్లూరుపేట పట్టణం లోని చెంగాళమ్మ ఆలయం కు సమీపంలో శిధిలావస్థలో ఉన్న కాళంగి బ్రిడ్జికి మంచి రోజులు వచ్చాయి. ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కృషి ఫలితంగా రాష్ట్ర ప్రభుత్వం కొత్త బ్రిడ్జ్ నిర్మాణం కోసం నిధులు మంజూరు చేస్తున్నట్లు జీఓ నెంబర్ 325 ను విడుదల చేసింది. ఆర్అండ్ బిశాఖా ద్వారా హై లెవల్ బ్రిడ్జ్ ను నాలుగు లైన్ల రోడ్డుతో నిర్మించనున్నారు. చెన్నై వైపు నుండి సూళ్లూరుపేట పట్టణం లోకి రావడానికి ఈ కాళంగి బ్రిడ్జ్ ప్రధానమని చెప్పాలి. బ్రిటిష్ కాలం నాటి ఈ బ్రిడ్జ్ స్తానం లో కొత్త బ్రిడ్జ్ ను నిర్మించాలన్నప్రజల కోరిక ఇప్పటికి తీరబోతున్నందుకు స్థానిక ప్రజలు ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య కు కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సంజీవయ్య కాళంగి బ్రిడ్జ్ నిర్మాణం కు 35 కోట్ల రూపాయిలు మంజూరు చేసినందుకు గాను సీఎం జగన్ మోహన్ రెడ్డికి సూళ్లూరుపేట ప్రజల తరుపున ధన్యవాదాలు తెలియజేశారు.








